# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




మిగతా 4లో..


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 17 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


### కోల్‌బెల్ట్ ప్రాంత అభివృద్ధికి
## డిఎంఎఫ్‌టి నిధులు ఇవ్వండి



✲ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరిన ఎమ్మెల్యేలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతాల అభివృద్ధికి డిఎంఎఫ్‌టి నిధులు విడుదల చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి కోల్‌బెల్ట్ ప్రాంతాల ఎమ్మెల్యేలు వినతిపత్రం అందజేశారు. కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో మైనింగ్ కారణంగా ప్రజల ఆరోగ్యంపై, జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు, మంచినీటి సరఫరా, రహదారి, ఆరోగ్య శిబిరాలు, విద్యా సౌకర్యాలు కల్పించేందుకు డిఎంఎఫ్‌టి నిధులు అత్యంత కీలకమన్నారు. ఇప్పటికే నిధులు మంజూరైన విడుదల విషయంలో ఆలస్యం జరుగుతుందన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులకు సహకరించాలని డిప్యూటీ సీఎంను రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు ఠాకూర్ మక్కన్‌సింగ్, చింతకుంట విజయరమణరావులతోపాటు పలువురు ఎమ్మెల్యేలు కోరారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి త్వరలో నిధులు విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం హామీనిచ్చినట్లు ఎమ్మెల్యేలు తెలిపారు.


### 17 నుండి భూభారతి చట్టంపై
# అవగాహన సదస్సులు

✲ 29 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కార్యక్రమాలు

✲ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుల షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 17 నుండి 29వ తేది దాకా జిల్లాలోని మండల స్థాయిలో భూభారతి చట్టంపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలకు రెవెన్యూ డివిజన్ అధికారులు, అదనపు కలెక్టర్(రెవెన్యూ), కలెక్టర్ హాజరై ప్రజలకు చట్టంలోని అంశాలను వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. 17వ తేదిన ఉదయం 10 గంటలకు బోయినపల్లి మండలం, 19వ తేదినా ఉదయం 10గంటలకు ఇల్లంతకుంట మండలం, 21న మధ్యాహ్నం 2గంటలకు రుద్రంగి మండలం, 23న ఉదయం 10గంటలకు వేములవాడ రూరల్ మండలం, మధ్యాహ్నం 2గంటలకు వేములవాడ మండలం, 24న ఉదయం 10గంటలకు గంభీరావుపేట మండలం, 25న ఉదయం 10గంటలకు తంగళ్లపల్లి మండలం, 28న మధ్యాహ్నం 2గంటలకు సిరిసిల్ల మండలంలో, 29వ తేదినా ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డిపేట మండలం, మధ్యాహ్నం 2గంటలకు వీర్నపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రైతులు, భూయాజమనులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భూభారతి అవగాహన సదస్సుల జిల్లా నోడల్ ఆఫీసర్‌గా సిరిసిల్ల ఆర్డీవో రాధా భాయ్ ను నియమించినట్లు తెలిపారు.



# భీమ్‌గల్‌లోచెక్కుల పంపిణీలో తోపులాట

బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య పోటాపోటీ నినాదాలు

నాయకులపై లాఠీచార్జి చేసిన పోలీసులు

రోడ్డుపై బైఠాయించిన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

తులం బంగారం అడిగినందుకు లాఠీఛార్జీ చేస్తారా ? ప్రశ్నించిన ప్రశాంత్‌రెడ్డి




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** భీమ్‌గల్ మండల కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు కళ్యాణలక్ష్మీ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. మంత్రి జూపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని మాట్లాడుతుండగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి లేచి ఖండించారు. ఒక్కసారి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్యకర్తలు అరుపులు ప్రారంభించారు. కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను బయటకు పంపే ప్రయత్నం చేయగా పోలీసులపై ఇసుక జల్లడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. అదుపులోకి రాకపోవటంతో పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. కార్యకర్తలతో పాటు మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి వేల్పూర్ ప్రధాన రోడ్డుపై బైఠాయించి కార్యకర్తలతో పాటు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ చెక్కులతో పాటు తులం బంగారం అడిగినందుకు లాఠీఛార్జీ చేస్తారా అంటూ ప్రశ్నించారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం



జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** పోలీస్ ఉద్యోగంలో ఒత్తిడిని నియంత్రించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే బుధవారం అన్నారు. ఆయన, జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆధునికంగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ కోర్టులను జిల్లా ఎస్‌పి డివి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, అదనపు ఎస్‌పి. ప్రభాకర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ పోలీస్ ఉద్యోగం నిత్యం ఒత్తిడితో కూడుకున్నదని, ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు, మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడలు ఎంతో అవసరమైనవని, క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, క్రీడలు మనశ్శాంతి, శారీరక ధారుఢ్యం, ఉల్లాసం కలిగిస్తాయి అని చెప్పారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కొత్తగా ప్రారంభించిన కోర్టులను పోలీసు అధికారులు, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎస్‌పి చిత్తరంజన్, సింగరేణి జిఎం విజయ భాస్కర్ రెడ్డి, ఆర్ఐలు పెద్దన్న, అంజన్న, సిఐలు రవీందర్, శ్రీధర్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వనున్నట్లు మండల పశు వైద్యాధికారి శశికాంత్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 16 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17 నుంచి 19వ రకు ఆర్నకొండ గ్రామంలో, 21న కోనేరుపల్లి, 23న రుక్మాపూర్, 24న రేవల్లి, 25న మల్లన్న పల్లి, 28న పెద్దకురుమ పల్లె, 29న దేశాయి పేట, 30న మంగళపల్లి, వచ్చే నెల 1న చిట్యాలపల్లి, 2న రాగంపేట, 5న కొలిమికుంట, 6,7న చొప్పదండి, 8న భూపాలపట్నం, 9న వెదురుగట్ట, 10,12న గుమ్లాపూర్, 13న సాంబయ్యపల్లి, 14న కాట్నపల్లి గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



ప్రజాపక్షం/చొప్పదండి: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బందిస్మారకార్థం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుంచి20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుండగా ఎల్‌ఎఫ్ కిషన్ ఆధ్వర్యంలో సిబ్బంది చొప్పదండి పట్టణంలోని పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా, అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సందీప్, మనోహర్,పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాపక్షం/ముత్తారం : మండలం లోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన కట్ల మొగిలిభాగ్యమ్మ ల కూతురు రజిత వివాహానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చొప్పరి సదానందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట నాయకులు కొండల్ రెడ్డి, వినీత్, దొమ్మటి రాజేందర్, గుడివెనుక ప్రసాద్, జక్కుల సాయి, చారి, విశ్వరామ్, పన్నాల సురేష్, సోమశెట్టి భూమయ్య, దాగారి సమ్మయ్య, గోస్కుల సదయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

## టెట్ పరీక్ష కోసం దరఖాస్తులు

ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్: ఏప్రిల్ 30 లోపు టెట్ పరీక్ష కోసం ఆసక్తి గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి బుధవారం తెలిపారు.పాఠశాల విద్యాశాఖ సంచాలకులు తెలిపిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిజి టెట్ 2025) కుహాజరుగుఅభ్యర్థులు 30 లోపు https://tgtet.aptonline.in/tgtet/ వెబ్ సైట్ నందు ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# ఘనంగా పోషణ జాతర

### హుజురైనా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి



ప్రజాపక్షం/హుజురాబాద్ : పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు హుజురాబాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పోషణ జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి హాజరయ్యారు. పోషణ జాతరలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, చేతుల పరిశుభ్రత, మిషన్ భగీరథ నీటి ప్రాధాన్యత ప్రయోగం వంటివి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసిన చిన్నారులకు ప్రీ స్కూల్ సర్టిఫికేట్లు అందజేసి, అంగన్వాడీ చిన్నారులు, పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన కూరగాయల సంతను పరిశీలించారు. వారి నుండి కూరగాయలు కొనుగోలు చేశారు. సీమంతాలు, అన్నప్రాసన పోషణ పక్వాడాలో భాగంగా పోషణ జాతరను పరిశీలించిన అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిప్యూటీ డిఎంహెచ్‌వో చందు, తహశీల్దార్ కనుక య్య, ఎంపిడివో సునీత, సిడిపివో సుగుణ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలి



ప్రజాపక్షం/వీణవంక : హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పిల్లి రవి యాదవ్‌లు తెలిపారు. కరీంనగర్ జిల్లా హమాలీ యూనియన్ సిఐటియు అనుబంధం వీణవంక మండల జనరల్ బాడీ సమావేశం మండల కేంద్రంలోని స్థానిక బీరన్న గుడి ఆవరణలో మర్రి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ మండల పరిధిలో పనిచేస్తున్న గ్రామాల హమాలీ కార్మికులకు కూలీ రేట్ల గడువు ముగిసిందని, ఏప్రిల్ 11 తేదీతో పాత ఒప్పందం గడువు ముగిసిన ం దున తిరిగి నూతన ఒప్పందం చేయాలని కోరారు. హ మాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, వారికి గుర్తింపు కార్డు ఇచ్చి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశా లలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల నాయకులు మంతిని రవి, రెడ్డిరాజుల కొమురయ్య, మేడుదుల శంకర్, పోతనవేని రవీందర్, నరసయ్య తదితరులున్నారు.

# ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, డిప్యూటీ తాహసిల్దార్ మహేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు భూభారతి-ఆర్.ఓ.ఆర్.చట్టంపై అవగాహన

### తూము రవీందర్ పటేల్

### * రైతులు పాల్గొనాలని అధికారుల వినతి



ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రహ్మణపల్లి రైతు వేదిక వద్ద గురువారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తహసీల్దారు తూము రవీందర్ పటేల్ తెలిపారు. బుధవారం ఎమ్పీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సులో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌తోపాటు మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొంటారన్నారు. భూ భారతి చట్టం విధి విధానాలు, ప్రాముఖ్యత, భూమి హక్కులు, భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజా పాలనలో తెచ్చిన చారిత్రక మార్పు వంటి వాటిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ధరణి స్థానంలో ప్రవేశపెట్టిన ఈ భూ భారతి పోర్టల్ ద్వారా రైతులకు అన్ని రకాల మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడీవో బి.వేణుమాధవ్, మండల వ్యవసాయాధికారి సతీష్, పర్యవేక్షణాధికారి కరుణాకర్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

### ఎస్ఐ వంశీకృష్ణ



ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల (బాయ్స్) పాఠశాల విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచిం చారు సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీసు సిబ్బంది న్నారు.

## మహిళలకు రక్తదానం

ప్రజాపక్షం/చొప్పదండి : కరీంనగర్ ఆసుపత్రిలో డెలివరీ నిమిత్తం అత్యవసర సమయంలో ఒక మహిళకు బి.నెగిటివ్ రక్తం అవసరం కాగా చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన గొల్లపల్లి నరేష్ 39వ సారి రక్తదానం చేశారు. ఈ రక్తదానంలో భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, ప్రముఖ రక్తదాత గాలిపెల్లి కుమార్ పాల్గొని నరేష్‌ను అభినందించారు. పలువురు రక్తదానం చేసి విలువైన ప్రాణాలు కాపాడాలన్నారు.

## అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికైన యువకునికి సన్మానం



ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి వెను వెంకబాబు మాధవి (వ్యవసాయ కూలీ)ల కుమారుడు సాత్విక్ రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీరా జిల్లాలో అగ్నివీర్‌లో ఉద్యోగం సాధించారు. ఉద్యోగం సాధించిన సాత్విక్‌ను చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్ సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, వెనువెంక బాబు, పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/రామడుగు: జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండల కేంద్రంలో విషాదాన్ని నింపింది. స్థానిక ఎస్సై కె.రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కావలి భూమయ్య (55) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా గ్రామంలోని తాటివనంలోకి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఉదయం పూట కూలీ పనులకు వెళ్లిన గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వగా పోలీసు లకు ఫిర్యాదు చేశారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి అన్న కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/జమ్మికుంట: ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది. జమ్మికుంటలోని వివాహానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో పట్టణంలోని పద్మశాలి వీధికి చెందిన పెరుమాండ్ల సుధాకర్‌ను మక్కల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అతివేగంతో ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో వెంటనే మెరుగైన వైద్యం నిమిత్తం అంబులెన్స్‌లో వరంగల్‌కు తరలించారు. సుధాకర్ పరిస్థితి విషమంగా ఉంది.

## ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం



ప్రజా పక్షం/ వేములవాడ: శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి నేపథ్యంలో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ అధ్యక్ష తన గురువారం ఉదయం తొమ్మిది గంటలకు దేవస్థానం చైర్మన్ గెస్ట్ హౌస్ నందు సమావేశం నిర్వహించనున్నట్లు, ఈ సమావేశమునకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామ అయ్యంగార్ ఐఏఎస్, ఈ శ్రీధర్ ఐఏఎస్ దేవాదాయ శాఖ కమిషనర్ ,వి టి డి ఏ వైస్ చైర్మన్ మరియు సీఈఓ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఐఏఎస్ లు, ఆర్కిటెక్ట్స్, స్థపతులు సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని సమావేశ అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం

ప్రజాపక్షం / కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని కొలనూరు, నిమ్మపల్లి గ్రామాలలో ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో పోషణపక్షం, చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీలో అందించే విలువైన పోషకాహారం గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కనకమ్మ, గంగాలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు సునీత, కొలనూరు అంగన్వాడీ క్లస్టర్ పరిధిలోని టీచర్లు ఆయాలు సిసిలు, సిఏ వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప ఉత్సవాలు

ప్రజాపక్షం / కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలలో భాగంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించి బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ప్రభుత్వ విప్ఆదికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆది కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాగండ్ల భూమేష్, మాజీ జెడ్పీటిసి నాగం కుమార్, ఏఎంసి చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు వాల్య నాయక్, బాశెట్టి నాగరాజు, అజీం పాషా, పెంతల శ్రీనివాస్, దగ్గ రవి, కురుమ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణ పిల్లర్ల వద్దే ఇసుక తవ్వకాలు

వంతెన నిర్మాణానికి పొంచి ఉన్న పెను ప్రమాదం పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను కలిపే వారధి అయినా ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు వాగుపై వంతెన నిర్మాణం చేపడుతున్న విషయం తెలిసిందే.అయితే వంతెన నిర్మాణ పిల్లర్ల నిర్మాణం వద్దే అక్రమంగా ఇసుక తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణానికి, వంతెన నిర్మాణానికి హానికరంగా ఉంటాయి. వంతెనల పక్కన ఇసుక తవ్వడం వల్ల వరదలు వచ్చినప్పుడు వంతెనలు దెబ్బతింటాయి, లేదా కూలిపోయే ప్రమాదం ఉంది. పర్యావరణానికి హానిఇసుక తవ్వడం ద్వారా నదుల గర్భం, తీర ప్రాంతాల పర్యావరణం దెబ్బతింటుంది. ఇది జలచరావరణం, స్థానికంగా ఉండే జంతువులకు హాని కలిగిస్తుంది.

**వంతెనలకు ప్రమాదం :** వంతెనల పక్కన ఇసుక తవ్వడం వల్ల ఆ ప్రాంతంలోని మట్టి పటుత్వం కోల్పోతుంది. దీంతో వంతెనల పిల్లర్లు, పునాదులు బలహీనపడతాయి. వరదలు వచ్చినప్పుడు వంతెనలు కూలిపోయే ప్రమాదం ఉంది.

**– పాటించని నిబంధనలు :** భారీ వంతెనలకు రెండు వైపులా 500 మీటర్ల పరిధిలో ఇసుక తవ్వకాలు చేపట్ట కూడదు, అనే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి.

అక్రమంగా ఇసుక తవ్వకాలు : ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తవ్వడం అక్రమం.

ఇది చట్టవిరుద్ధం , జరిమానాలకు లోబడి ఉంటుంది.

**పరిష్కారాలు :** ఇసుక తవ్వకాలను నియంత్రించడానికి, పర్యావరణాన్ని కాపాడటానికి, చట్టాలను కఠినంగా అమలు చేయాలి,ప్రజల్లో అవగాహన కల్పించాలి.

**ఇప్పటికే రెండుమార్లు కూలిన వంతెన గడ్డర్లు :** ఇప్పటికే ఓడేడు మానేరు వాగులో నిర్మిస్తున్న మానేరు వంతెన సంబంధించిన గడ్డలు రెండుసార్లు కూలిన విషయం తెలిసిందే, అయినప్పటికీ వంతెన నిర్మాణానికి సంబంధించిన పిల్లర్ల వద్దే ఇసుక తవ్వకాలు చేపట్టడంతో వంతెన నిర్మాణానికి పెను ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం స్థలంలో ఇసుక తవ్వకాలను చేపట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు.పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఐకెపి, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోనె సంచులు, లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని రైతులకు ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి ఫిర్యాదులు సమస్యలు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728224045 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి : ఎస్పి మహేష్ బిగితే



ప్రజాపక్షం/ఇల్లంతకుంట: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బిగితే బుధవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ సంబంధించిన రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలతో పాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలతో పాటుగా సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో ఎంత మంది రౌడి షీటర్లు ఉన్నారు, వారిని ఎలా తనిఖీ చేస్తారని అడిగి తెలు సుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వారి సమస్యను తెలుసుకొని వారికి భరోసా నమ్మకం కల్పించాలని, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పెట్రోలింగ్ సమయంలో తప్పని సరిగా రౌడీ, హిస్టరీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయాలని మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, గంజాయి సేవించడం, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. అధికారులకు, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పండ్ల మొక్కలకు డ్రిప్పింగ్ (బిందు సేద్యం) ను ప్రారంభించి, ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణాధారమని, ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతగా నాటిన మొక్కలను రక్షించాలని తెలిపారు. ఇందులో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## పంట పొలాలు పరిశీలించిన వ్యవసాయ అధికారి



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంట పొలాలు,మామిడి తోటలను మండల వ్యవసాయ అధికారి అనూష, మండల విస్తరణ అధికారుల తో కలిసి పరిశీలించారు. బుధవారంమండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్ అకాల వర్షానికి గింజ నేల రాలిన, నేలకు ఒరిగిన వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి అనూష పరిశీలించారు.అనంతరం ప్రాథమిక నివేదికగా 2000 ఎకరాల వరి, 40 ఎకరాల మామిడి తోట వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మనీషా, శ్రీలేఖ ఓడేడు రైతులు, అడవి శ్రీరాంపూర్ రైతులు తదితరులు ఉన్నారు.

## పాలకుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని కన్నాల, ఘన్శ్యామ్దాస్నగర్, బామ్లానాయక్తండా, రాణాపూర్, ముంజంపల్లి, మారేడుపల్లి, ఉండేడ గ్రామాల్లో కన్నాల ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కన్నాల ప్యాక్స్ చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏలాంటి కోతలేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. దళారులకు ధాన్యం విక్రయించి ఆర్థికంగా నష్టపోకూడదని, మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విషప్రచారాలు నమ్మొద్దు

*ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రజాపక్షం/ చందుర్తి : మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రతి నిత్యం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై,కాంగ్రెస్ ప్రజాపాలనపై ప్రతిపక్షాల విషప్రచారాలు నమ్మొద్దని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రం లోని రైతు వేదికలో 42 మందికి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 42 లక్షల 4872ల విలువ గల చెక్కులు,39 సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు దాదాపు 13 లక్షల 28 వేల విలువ గల చెక్కులను స్థానిక నాయకుల తో కలిసి బుధవారం పంపిణీ చేశారు. దేశం లో 28 రాష్ట్రాల్లో ప్రజలకు దొడ్డు బియ్యం అందజేస్తుండగా కేవలం తెలంగాణాలో మాత్రమే సన్న బియ్యం అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.20వేల 650 కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ అందజేశామని,నియోజకవర్గానికి 4700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేశామన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ , ఏఎంసి డైరెక్టర్ మర్రి కృష్ణ , ఎంఆర్ఓటి శ్రీనివాస్ , నాయకులు గొట్టె ప్రభాకర్, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : సిరిసిల్ల జిల్లా పరిధిలో లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్ జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశాలుజారీ చేశారు. బుధవారం ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ఝా, సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని, ఆడపిల్లలు భ్రూణ హత్యలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పిసిఎన్ఓ యాక్ట్ సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వయిజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలుజరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలని, అత్యవసరమైన పక్షంలో నే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, డా. లక్ష్మీ నారాయణ, డా. పెంచలయ్య,ప్రోగ్రాం ఆఫీసర్లు వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/వీర్నపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయం ఎదుట ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఇంచార్జి ఎంపీడీఓ వాజీద్, ఏపిఓ శ్రీహరికి వినతి పత్రం అందించారు. జిల్లా ఉపాధ్యాక్షులు రాజునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించి, ఎఫ్టిఏఫ్ పే స్కేల్, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు నగరపు దేవేందర్, ఉపాధ్యక్షులు రాజు, ఎల్లయ్య, లోక నాయక్, మనోజ్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

*** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

*** కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**



**ప్రజాపక్షం / కోనరావుపేట :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో అర్హులైన 23 మంది లబ్దిదారులకు 23లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కింద ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. నిమ్మపల్లి గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి మహోత్సవంలో ప్రభుత్వ విప్ పాల్గొని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వర్లును చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మైలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రైతు ప్రయోజనాల కోసం 21వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని కోనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందన్నారు. సన్న బియ్యంపై బిజెపి రాజకీయం చేస్తుంది..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీపై బిజెపి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కొందరు ప్లెక్సీలు కట్టి మేం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, బిజెపి పంపిణీ చేస్తే బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళా ప్రజలకు ఉచిత ఆర్టీసి ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూ.లకే సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు అజీం పాషా, బాశెట్టి నాగరాజు, వాల్య నాయక్, వెంగలి వెంకన్న, ఏపిఎం రాకేష్, నాయకులు పెంతల శ్రీనివాస్, సదానందం, లింబాద్రి పాల్గొన్నారు.

# దండకారణ్యంలో...ఆదివాసీలపై దాడులను అపాలి

ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

- ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ మల్లన్న

- జగిత్యాలలో కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టే ప్రయత్నాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తీపికొట్టాలని ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న పిలుపునిచ్చారు.అలాగే దండకారణ్యంలో ఆదివాశిలపై దాడులను వెంటనే అపాలని మల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుత జగిత్యాల కేంద్రంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 20 న కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని నాయకులు బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్బంగా మల్లన్న మాట్లాడుతూఅడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డ మంగ్లీ సోడి మొదలు రేణుక, మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు, దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందన్నారు.ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మ ణ్, సిపిఐ ఎమ్మెల్యే, సిపిఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐ ఎప్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామిలు పాల్గొంటున్నారని మల్లన్న తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్ లు గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, టీజేఏసిరాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజమల్లయ్య, ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ, ఏ ఐ టీ యు సి జగిత్యాల టౌన్ ఇంచార్జి సిపిఐ నాయకులు వెన్న మహేష్, భారత్ బచావో జగిత్యాల జిల్లా నాయకులు పిట్టల నారాయణ,మేడి రాజగౌడ్,ఎండి ఖయ్యూమ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో బుధవారం బీర్‌పూర్ గ్రామానికి చెందిన చల్లా రాము లక్ష్మ ణ్ తండ్రీ రాజన్న, అలా గే యశోద రాజన్న చీరినేని రాజన్న చనిపోగా వారి కుటుంబసభ్యులను బుధవారం జగిత్యాల ఎంఎల్‌ఏ సంజయ్‌కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు ముప్పాల రాంచందర్‌రావు, ఏనుగుమట్ల హరీష్, ఏనుగు శ్రీనివాస్, అపాల జలంధర్, చీరినేని రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ప్రభుత్వం

*** ప్రభుత్వ విప్ అడ్లూరి**

ప్రజాపక్షం/ధర్మపురిఃదుబాయ్ లో హత్యకు గురైన ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన శ్రీనివాస్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. బతుకు దెరువుకై దుబాయి వెళ్లిన దమ్మన్నపేట వాసి స్వర్గం శ్రీనివాస్(43) ను గత శుక్రవారం మతోన్మాదులు కత్తులతో దాడిచేసి హతమార్చగా మృతుని కుటుంబాన్ని బుధవారం విప్ అడ్లూరి, జీవన్ రెడ్డిలు కలిసి శ్రీనివాస్ మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉపాధి కోసం వెళ్లి ఉన్మాది చేతిలో హతం కావడం చాలా దురదృష్టకరమని పేర్కొంటూ అక్కడి ఇండియన్ ఎంబసీ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పిస్తామని అన్నారు. అదే విధంగా మృతుడు శ్రీనివాస్ కుమారునికి అవుట్ సోర్సింగ్ జాబ్ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు, ఎన్నారై పాలసీ కింద రూ.లు 5లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించేలా చూస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ కోరారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ,సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు .రైతులు వరి ధాన్యాన్ని 17శాతం తేమాతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ,దళారీలకు విక్రయించి మోసాలకు గురి కావద్దని ఆయన తెలిపారు .రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం మండలంలోని గుంజపడుగు ,అగ్గిమల్ల ,గంగాదేవి పల్లి ,రాఘవ పట్నం , శ్రీరాములపల్లి ,మల్లన్న పేట ,నందిపల్లి ,రాపల్లి ,ఇస్రాజ్ పల్లి ,గంగాపూర్ ,వెనుగుమట్ల ,అబ్బాపూర్ గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ రాజ సుమన్ రావు ,ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్ లు కలిసి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో , పిఎసిఎస్ చైర్మన్ రాజ సుమన్ రావు, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,తహసిల్దార్ వరందన్ ,ఆర్ ఐ అనూష ,మార్కెట్ ఇన్చార్జి కార్యదర్శి వరలక్ష్మి , వ్యవసాయ అధికారి కరుణ ,ప్యాక్స్ సీఈఓ సుధాకర్ ,కాంగ్రెస్ నాయకులు రేవెల్ల సత్య నారాయణ గౌడ్ ,చిర్ర గంగాధర్ ,అరవింద్ గౌడ్ ,కొండ వెంకటేష్ గౌడ్ ,రాపల్లి గంగన్న ,ఏఎంసి డైరెక్టర్ లు జలంధర్ ,సురేందర్ రెడ్డి ,కట్ట లక్ష్మ ణ్ ,మార్కెట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు .

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అంగన్వాడి కేంద్రాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు .బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి గర్భవతులకు ,బాలింతలకు అవగాహన కల్పించారు .గర్భిణీలు ,బాలింతలు ఆకుకూరలు ,చిరుధాన్యాలు తీసుకోవాలని తద్వారా పోషకాహారం లభించి ఆరోగ్యంగా ఉంటారన్నారు .అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు ,బాలింతలు లబ్ధిదారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ప్రతి నెల పిల్లల ఎత్తు బరువులను చెక్ చేసుకోవాలని తల్లులకు వివరించారు .ప్రసవ అనంతరం పాప బాబు పుట్టిన వెంటనే గంటలోపు ముర్రు పాలు పట్టించాలని అలాగే ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు .అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ సామల రాజేశం మాట్లాడుతూ అత్యవసర సమయంలో 1098టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని పిల్లల సంరక్షణ కోసం సహాయం అంది సహాయం అందిస్తారని పిల్లలు లేదా వారి తల్లిదండ్రులు గర్భిణీలు ఎవరైనా ఆపదలో ఉన్న పిల్లలకు సహాయం కోసం కాల్ చేయవచ్చని అన్నారు .ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి ,సూపర్వైజర్ జానకి ,చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ సామల రాజేశం ,అంగన్వాడి టీచర్ లాల్ బి ,హరిత ,ఏఎన్ఎం లు ,ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు తల్లులు పిల్లలు తదితరులుపాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన కేటీఆర్



**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ షకీల్ ఆమెర్ స్వగృహంలో షకీల్ ఆమెర్ దంపతులను పరామర్శించారు. ఆర్మూ ర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ఆరోగ్యం



ఐసిడిసి సూపర్వైజర్ చందన

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** రోజువారి ఆహారంలో చిరుధాన్యాలను చేర్చడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని ఐసిడిసి సూపర్వైజర్ కె. చందన బుధవారం అన్నారు. శ్రీరాంపూర్ మండలంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడిన చందన, చిరుధాన్యాలతో చేసిన వంటలను ప్రదర్శించి వాటి పోషక విలువలను, ఆరోగ్యపరమైన ఉపయోగాలను వివరించారు. పిల్లల బరువు, రక్తహీనత నివారణ కోసం సమతుల్యత ఆహారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. ఆహారంలో విభిన్న పోషకాలు ఉండటంతో పిల్లలు ఆరోగ్యంగా ఎదగగలుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా, తల్లులు మరియు అంగన్వాడి టీచర్లు కూడా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం విజయ, ఆశా వర్కర్ వనిత, ఆర్పి తిరుపతమ్మ, పిల్లల తల్లులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి అర్చకులు రమేష్ మృతి



**ప్రజాపక్షం/లక్ష్మ - ణచందా :** పూజారి రమేష్ మృతికి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంతాపం తెలిపారు. మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గత 30 సంవత్సరాల నుండి ఆలయ పూజారిగా సేవలు అందిస్తూ బుధవారం మృతి చెందాడు రమేష్ పంతులు మృతికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు.

## అందరి సహకారంతో విద్యార్థుల నమోదు పెంచాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ అర్బన్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల వెంకటాపూర్‌ను జిల్లా విద్యాధికారి రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాలు, పరిసరాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట సిబ్బందికి తగు సూచనలు చేశారు.భవనంలో చేయవలసిన చిన్న చిన్న మరమ్మతుల గూర్చి కార్యాలయంలోని ప్రణాళికా విభాగంను సంప్రదించాలని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సంగ్రహణాత్మక పరీక్షలు 2ను పరిశీలించారు. అనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి, తరగతుల వారీగా గ్రూపులు ఏర్పాటు చేసి, విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలని, తరగతి గదిలో వారి ప్రగతిని ప్రదర్శించాలని, ప్రతి తరగతి ఉపాధ్యాయుడు, తమ తరగతికి సంబంధించి ప్రతి విద్యార్థి ఇంటిని సందర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. గ్రాంటుల వివరాలు అడిగి, ఆయా గ్రాంట్లను చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉన్నత తరగతి ఆయన ఏడో తరగతి విద్యార్థులు, పై తరగతి కోసం దగ్గర్లోని ప్రభుత్వ పాఠశాలలోనే 8వ తరగతిలో ప్రవేశం పొందునట్లు చూడాలన్నారు. ఈ నెల 23వ తేదీన తల్లిదండ్రులతో సమావేశం ఏర్పరిచి, గ్రామ పెద్దలు,వీడిసి మెంబర్లు,ఇతర ప్రముఖులను హాజరుపర్చి, పాఠశాల విద్యార్థుల నమోదు పెంపు, పాఠశాల ప్రగతి, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన సూచన, సలహాలు తీసుకొని, పాఠశాల అభివృద్ధిలో వారి సహకారం తీసుకోవాలని వారికి సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ గురించి వివరంగా వివరించాలన్నారు.అదే విధంగా ఉపాధ్యాయులు సెలవులు తక్కువగా వినియోగించుకోవాలని, సెలవులు తక్కువగా వినియోగించుకునే అంశంను ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవార్డులు ప్రకటించే సమయంలో, అవార్డు పరిశీలను అంశాలలో,ఒక అంశంగా చేర్చి, పరిశీలింపచేయడం జరుగుతుందని, దానిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా తమ పాఠశాల విద్యార్థులకు ప్రతి తరగతికి ఒక ప్రత్యేక సమ్మర్ ఆక్షన్ ప్లాన్ రూపొందించి,అందించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త యన్.ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సుహాసిని, ఉపాధ్యాయులు భీమేష్, సాయన్న, సంగీతలు పాల్గొన్నారు.

## బంజారాల ఐక్యత కోసమే ఆలయ నిర్మాణం

దీక్షగురు మహారాజ్, బంజారా కులసంఘ పీఠాధిపతి



**ప్రజాపక్షం/చెన్నూరుటౌన్ :** బంజారా బంజారాల ఐక్యత కోసమే తమ ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్, జగదాంబ దేవిల ఆలయ నిర్మాణాలు చేపడుతున్నట్లు బంజారా కుల సంఘ పీఠాధిపతి దీక్ష గురు మహారాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రోజున కోటపల్లి మండలం ఎసన్వాయి గ్రామంలో భూమి పూజ నిర్వహించి, ఆలయ నిర్మాణానికి భూమిని దానంగా ఇచ్చిన భూక్యా సీతాబాయి, బద్య నాయక్ దంపతులను అభినందించారు. ఆరాధ్య దైవాలను స్మరిస్తూ బంజారాలంతా అభివృద్ధి వైపు ముందుకు నడవాలని ఆయన సూచించారు. సమాజంలో అసమానతలు తొలగాలని విద్య ద్వారానే మార్పు సాధ్యమవుతుందని, బాల్య వివాహాలకు అందరూ దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని, అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం తండా వాసులతో భక్తి సమావేశాలు నిర్వహించి, తండా నాయక్ కారోబార్ వ్యవస్థ గురించి అవగాహన కల్పించి ఐదుగురితో కూడిన నాయక్ కారోబార్ల కమిటీని ఏర్పాటు చేశారు. తండా నాయకగా అజ్మేరా సంతోష్ నాయక్, కారోబారిగా బుఖ్య బాధ్య నాయక్, డావ్ గా భానోత్ సురేష్, విచారిగా అజ్మీర నాగేష్, గేరియగా అజ్మేరా హరిలాల్‌లను నియమిస్తున్నట్లు బంజారాల సమక్షంలో ప్రకటించి తండా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీమా నాయక్, సర్పంచుల సంఘ అధ్యక్షుడు సపోర్ట్ శంకర్ నాయక్, మొదటి తండా పెద్ద ధూప నాయక్, లోకేష్ ప్రేమ్ కుమార్, కిష్టయ్య, హర్ష నాయక్, మహేందర్, లాల్ కుమార్, సంపత్, అజ్మీర పున్నం, మధు మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్ ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

200 గజాల స్థలంతో ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో ధీర్ఘకాలికంగా పెండింగ్‌లోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి 200 గజాల స్థలంతో ఇంటి నిర్మాణం చేపట్టి జర్నలిస్టులను ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర రక్షణ కమిటీ కన్వీనర్ బొబ్బిలి నర్సయ్య జల్లా అధ్యక్షులు సంజీవ్ అన్నారు. బుధవారం జిల్లా ఐడీఓసీలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు సమస్యలను వివరిస్తూ జర్నలిజాన్ని వృత్తిగా నమ్ముకుని పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం దొరకడం లేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ఎన్నో పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు చేయూత, సహకారమందిస్తున్నారని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలలో ఎంపిక చేయాలని కోరారు. జిల్లాలో ధీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్లు స్థలాల సమస్యలను పరిష్కరించి 200 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలన్నారు. కొర్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యమందించేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని, మరణించిన జర్నలిస్టుల కుటుంబంలో అర్హత కలిగిన ఒక్కరికి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు అందిస్తున్న 3 వేల పెన్షన్ 10 వేలు పెంచాలని, అలాగే వారి పిల్లలకు కార్పోరేట్ విద్య ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా అందించాలని మంత్రిని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శేఖర్, సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యం



మంచిర్యాల డిసిపి భాస్కర్

**ప్రజాపక్షం/మంచిర్యాల :** పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా పోలీసు అధికారులకు మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ సూచించారు. బుధవారం మంచిర్యాల డిసిపి కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, స్టేషన్ల రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించాలని, స్టేషన్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, అసాంఘీక కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఎసిపిలు ఆర్. ప్రకాష్, వెంకటేశ్వర్, ఎ.రవికుమార్, జిల్లా సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకే మజ్జిగ పంపిణీ



ఎస్‌పి శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ఎస్‌పి డివి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని అదనపు ఎస్‌పి ప్రభాకర్ రావు, ఎఎస్ పి చిత్త రంజన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు వేసవి దృష్ట్యా పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో రద్దీ ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో మాత్రమే మజ్జిగ పంపిణీ ఎండలు తగ్గేవరకు ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, వాంకిడి సిఐలు రవీందర్, సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన డిఎస్‌పి



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** పోలీసులు ప్రజలకు సేవ చేసే కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటారని, వేసవిలో ప్రజల దప్పిక తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని డిఎస్‌పి రామాంజనం అన్నారు. బుధవారం సిర్పూర్‌టి మండలంలో పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ చౌక్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి సిర్పూర్ టి మండలకేంద్రానికి వచ్చే ప్రజలు ఎండలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు బస్టాండ్ వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమం కోసం కూడా పోలీసులు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ముత్యం రమేష్, ఎస్ఐ కమలాకర్, పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

# ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఓపెన్ పదవ తరగతి పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఓపెన్ ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలను



ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఓపెన్ పదవ తరగతికి 697 మంది,ఓపెన్ ఇంటర్‌కు 511 మంది విద్యార్థులు హాజరవనున్నారని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు అయిదు నిమిషాల ఆలస్యానికి అనుమతించాలన్నారు. అయితే సిబ్బంది, విద్యార్థులకు మొబైల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని సూచించారు.ప్రశ్నపత్రాల రవాణ సమయంలో భద్రతా ఏర్పాట్లు ఖచ్చితంగా ఉండాలన్నారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరా నిరవధికంగా ఉండేలా చూడాలని,పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. బెంచీలు, బల్లలు సరైనస్థితిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిఈఓ పి.రామారావు, ఎసిజిఈ పరమేశ్వర్, డిఎంహెచ్ఓ రాజేందర్, సిడిపిఓ నాగమణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే.. జైలు, వాహన రిజిస్ట్రేషన్ రద్దు

### నిజామాబాద్ సిపి సాయిచైతన్య

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** మైనర్లకు వాహనాలు నడపటానికి ఇస్తే వారి తల్లిదండ్రులకు జైలుశిక్ష, వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. బుధవారం కమిషనర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఇకనుండి రోజు



జిల్లాలో మైనర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఇప్పటివరకు మైనర్లు వాహనాలు నడుపుతు పట్టుబడితే, పోలీసు వారు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు వేసేవారు, కానీ ఇకనుండి మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు, మైనర్లు వాహనం తీసుకుని రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఎవరైనా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే ఎం.వి. యాక్టు 2019 సెక్షన్ 199 ఏ. ప్రకారం సంబంధిత కోర్టులలో హాజరుపరుచబడుతారన్నారు. వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, 25 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. మైనర్లు పట్టుబడిన వారికి 25 సంవత్సరాల వయసు నిండినంత వరకు డ్రైవింగ్ లైసెన్సుకు అనర్హుడుగా ప్రకటిస్తూ అట్టి వాహనం యొక్క రిజిస్ట్రేషన్ సంవత్సరం వరకు రద్దు చేస్తామని తెలిపారు. కావున ఎవరు కూడా మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వరాదని తెలిపారు.

# మాజీ ఎంపిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్ తండ్రి సనా ఉల్లఖాన్ ఇటీవలే అనారోగ్య కారణాలతో మరణించడంతో బుధవారం ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కఠిన సమయాల్లో ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు ఉంటాయని ధైర్యాన్నిచ్చారు. వారి తండ్రితో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే, నాయకులు ప్రేమ్‌నాథ్ రెడ్డి, అజీజ్, పల్లోల్ల నాగేష్, కిషన్ పటేల్, గోవింద్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్‌కు ఆర్టీసి బస్సులు నడపాలి



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రానికి ధర్మపురి దక్షిణ కాశీగా పేరు పొందిన క్షేత్రం నుండి ధర్మపురి పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీర్‌పూర్ మండలానికి ఆర్టీసి బస్సు సౌకర్యం లేకపోవడం వలన బీర్‌పూర్ మండల ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రైవేట్ వాహనాలు సరియైన సమయానికి రాకపోవడం వలన అలాగే ప్రైవేట్ వాహనాల చార్జీల మోతలతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని , ఇకనైనా ఆర్టీసి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ధర్మపురి నుండి బీర్‌పూర్ మండలానికి బస్సు సౌకర్యం కల్పించాలని బీర్‌పూర్ మండల ప్రజలు కోరుతున్నారు

# కుస్తాపురం భూమేష్ ఆధ్యాత్మిక పాదయాత్ర

### 1306 కిలోమీటర్ల విశిష్ట ప్రయాణం

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** ఆత్మవిశ్వాసం, దేవునిపై నమ్మకం, భక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపిస్తున్నారు. దిలావర్పూర్ మండల కేంద్రానికి చెందిన కుస్తాపురం భూమేష్ ప్రతి సంవత్సరం ఆంజనేయస్వామి మాల ధరిస్తూ పాదయాత్రగా ఆయా ఆలయాలను, పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటూ తన అపార భక్తి చాటుతూ ప్రజలకు ఆధ్యాత్మిక మార్గాని అందిస్తున్నారు. ఇందులో భాగంగా 38 రోజుల క్రితం ఆంజేయస్వామి మాలాధారణ చేసిన భూమేష్ ఆధ్యాత్మిక పాదయాత్రను



మండల కేంద్రం నుండి ప్రారంభించారు. 38 రోజులలో సుమారు 1306 కిలోమీటర్లు పాదయాత్రగా ప్రయాగ్రాజ్, అయోధ్య, కాశి తదితర దేవాలయాలను విజయవంతంగా దర్శించుకున్నారు. దిలావర్పూర్ మండల కేంద్రం నుండి ప్రారంభమైన వారి పాదయాత్ర సుమారు 924 కిలోమీలర్లు సాగుతూ ముందుగా ప్రయాగ్రాజ్ దర్శించుకున్నారు. అక్కడి నుండి 164 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి అయోధ్య చేరుకొని శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్య నుండి 218 కిలోమీటర్లు పాదయాత్రను కొనసాగించి బుధవారం కాశి చేరుకొని అక్కడ పుణ్యస్నానాలు చేసి కాశి విశ్వనాథుడిని దర్శించుకున్నారు.

# అంబేద్కర్ జయంతి అంటే అంత అలుసా..

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** భారత అత్యున్నత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశిస్తే ఆయన ఆదేశాలను బేఖాతరు చేస్తూ మండల స్థాయి అధికారులు అంబేద్కర్ జయంతి వేడుకలకు డుమ్మా కొట్టారు. ఏప్రిల్ 14న జరిగిన జయంతి ఉత్సవాల్లో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు, దళిత ఆర్గనైజేషన్ కలుపుకుని కార్యక్రమం చేయాలని ఆదేశించగా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎలాంటి సమాచారం లేకుండా విధులకు హజరు కాకుండా జయంతి ఉత్సవాలను నిర్వీర్యం చేశారని, అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు ఎర్ర రమేష్ అన్నారు. మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయితీలు ఉండగా, 14 గ్రామాలలో అసలు అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు హజరు కాలేదని, అంబేద్కర్ అంటే అంత చిన్న చూపా అంటూ ప్రశ్నించారు. అధికారిక కార్యక్రమాలలో పాల్గొనని కార్యదర్శులను తక్షణమే



విధుల నుండి బహిష్కరించాలని, మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. మండల స్థాయి అధికారి అయ్యుండి కూడా ఎంపిడివో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొనక పోవడం ఎంతవరకు సమంజసం అని, పిర్యాదు చేయడానికి వెళితే అంబేద్కర్ చిత్రపటం కార్యాలయంలోని మూలనపడి ఉండడంతో అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాము, రాజు, శేఖర్, లక్ష్మ ణ్, సతీష్, భీమరాజ్, ప్రేమ్, మనోహర్, చౌదేస్, వినీల్, రాము పాల్గొన్నారు.

# ఎంపీహెచ్ఏ నియామక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఎంపీహెచ్ఏ (మహిళా) రెగ్యులర్ రిక్రూట్మెంట్ లో జరిగిన వ్రాత పరీక్ష అనంతరం జరుగాల్సిన నియామాక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలనీ తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ణాటి సాయిరెడ్డి, గాండ్ల మధురిమలు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మెడికల్, పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్ 1 రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ రిక్రూట్ మెంట్ విషయమై ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్.వి కర్ణన్, ఎం హెచ్ ఎస్ ఆర్ బీ బోర్డ్ చైర్మన్ గోపీకాంత్ రెడ్డిలను కల్సి పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశామని రాష్ట్ర మహిళా ఏఎన్ఎంల సంఘం నాయకురాలు గాండ్ల మధురిమా తెలిపారు. ఈ సందర్భంగా మధురిమా మాట్లాడుతూ గత డిసెంబర్‌లో జరిగిన వ్రాత పరీక్ష ఫలి



తాల విషయంలో ప్రభుత్వం పలు అంశాలను పరిశీలించలన్నారు. 2018 రిక్రూట్మెంట్‌లో రెగ్యులర్ అయి న 150 మంది మళ్ళీ పరీక్ష రాసిన వారికీ ప్రభుత్వం వేయిటెజ్ మార్కులు నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, మధురిమ, శైలజ, రాజశ్రీ, చిలకమ్మ, లక్ష్మి కాంత, కవిత,విజయ, మహేశ్వరి పాల్గొన్నారు.

# రేపటి నుండి జొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం



మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

### తక్షణమే ఆదేశాలు జారీ చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/బైంసా :** ముధోల్ నియోజకవర్గంలో జొన్న పంట ఎక్కువగా సాగవుతున్న తరుణంలో రైతులకు మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హైదరాబాదులో కలిశారు. అదేవిధంగా కొనుగోలు పరిమితిని పెంచాలని కోరారు. ఎమ్మెల్యే కలిసిన వెంటనే తక్షణమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మంత్రి ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎకరానికి కొనుగోలు పరిమితిని పెంచాలని కోరగా ఎకరానికి 14 క్వింటాళ్ల లను కొనుగోలు చేయనున్నారు. రైతుల సౌలభ్యం కోసం మరింత పెంచాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గనికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్‌కు, ముఖ్యమంత్రికి జిల్లా ఇంచార్జ్ మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు.

# పోషణ పక్వాడ కార్యక్రమం

**ప్రజాపక్షం/సారంగపూర్ :**జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పోచంపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడలో భాగంగా 1000రోజుల ప్రాముఖ్య



తను గురించి గర్భిణీలు పౌష్టికాహారం, చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలు చేయడం పట్ల అవగాహన కల్పించారు. ఆటపాటలతో పాటు పోషకాహారం అందించి పాఠశాలలో చేర్పించే వరకు అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులను తీర్చిదిద్దుతాయని పంచాయితీ కార్యదర్శి రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పుష్ప, అన్నపూర్ణ, సీఏ కవిత, ఆశవర్కర్ కవిత, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా సొత్కు ఉదయ్



**ప్రజాపక్షం/ మందమర్రి :** మందమర్రి పట్టణ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడిగా సొత్కు ఉదయ్ కుమార్‌ను నియస్తూ బుధవారం పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా తీర్చిదిద్దడంలో సేవాదళ్ కీలకపాత్ర పోషిస్తుందని, తెలంగాణ ప్రదేశ్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నాయకత్వంలో సేవాదళ్ విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి హాఫీజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, మహిళా అధ్యక్షురాలు గడ్డం రజని, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షుడు నెరువట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి పాల్గొన్నారు.

## సమయస్ఫూర్తితో బయటపడవచ్చు



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు సమయ స్ఫూర్తితో క్షేమంగా బయటపడవచ్చని అందుకు సంబంధించిన అవగాహన ఉండాలని ఫైర్ ఆఫీసర్ పి.నర్సింగరావు అన్నారు. బుధవారంస్తానిక నారాయణ టవర్స్ నియర్ ఓల్డ్ ప్రభాత్ టాకీస్ వద్ద అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా అపార్టుమెంటులో ఎల్పిజి గ్యాస్ ప్రమాదాల నివారణ, ప్రమాదాలనుంచి బయటపడడం గురించి క్లుప్తంగా అపార్టుమెంటు వాసులకు వివరించారు. ఎల్పిజి గ్యాస్ వలన అగ్ని ప్రమాదం సంభవించినట్లయితే వాటిని ఎలా నివారించాలి, వారికి వివిధ రకాల ట్రిక్స్ ద్వారా మంటలను ఎలా అరికట్టాలి, దాని గురించి క్లుప్తంగా వివరించి చెప్పారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె. మదు, జి. ప్రశాంత్, సురేందర్, సూరజ్ కిరణ్, ప్రశాంత్ గౌడ్, అపార్టుమెంటు వాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా బిసి కులగణన చేపట్టాలని పాదయాత్ర




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** దేశవ్యాప్తంగా బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తు బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా నుండి జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాదయాత్రను ప్రారంభించారు. మంచిర్యాల ఐబి చౌరస్తాలో మొదలైన బిసిల పాదయాత్ర పాతమంచిర్యాల, వేంపల్లి, ముల్కల్ల మీదుగా హాజీపూర్ మండల కేంద్రం వరకు సాగుతుంది. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గోన్న బిసి నాయకులు మాట్లాడుతూ, జనగణన పట్టికలో 34 కాలమ్స్ ఉన్నాయని కులగణన చేరిస్తే అదనంగా ఒక కాలం మాత్రమే చేరుతుందని దీనికి రూపాయి కూడా ఖర్చు కాదని ఈ విషయాన్ని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర పాలకులు దేశంలో ఉన్న 85 కోట్ల మంది బిసిలను ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. జనగణనలో కులగనన భాగం చేస్తే విద్యా ఉద్యోగాలతో పాటు ప్రస్తుతం స్థానిక సంస్థలలో కొనసాగుతున్న రిజర్వేషన్ పెంచాల్సి వస్తుందని కేంద్ర పాలకులు భావిస్తున్నారని ఆరోపించారు. చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి వస్తుందని బిసి కులగణన అనుకూలంగా దేశంలో గుర్తింపు పొందిన 27 రాజకీయ పార్టీలు అనుకూలంగా ఉన్నాయని పది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మాణాలు చేసి కేంద్రానికి పంపినప్పటికి బిసికులగణన చేపట్టకపోవడం అంటే ఇది బిసిల వివక్షగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా బిసిల న్యాయమైన డిమాడ్ బిసిల ఉద్యమ ఆకాంక్ష బిసిలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాట ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో ఈ అంశాన్ని తీసుకువెళ్ళి బిసి సమాజాం ముందు బిజెపిని దోషిగా నిలబెట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, డాక్టర్ రఘునందన్, నాయకులు శాఖపురి భీంసేన్, శ్రీపతి రాములు, పెండ్లి రాములు, ఆరెందుల రాజేశం, అంకం సంతోష్, చెలిమెల అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటాం

### గిరిజన ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి



**ప్రజాపక్షం/కాసిపేట :** బాధితులకు అన్ని విధాల అండగా ఉంటాం అని, ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని గిరిజన ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి అన్నారు. బుధవారం కాసిపేట మండలంలోని గొర్రెగాడు గ్రామానికి వెళ్లిన ఆయన కుశంగా భూదేశ స్వామి తల్లి మృతి విషయాన్ని తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించారు. పళ్ళెం గ్రామానికి వెళ్లిన ఆయన ఐదు రోజుల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందిన వెడమ కిషన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని చెప్పారు. అన్ని విధాలుగా సహాయం అందేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కో ఆర్డినేటర్ వేముల కృష్ణ, మల్కేపల్లి మాజీ ఎంపిపి మడావి భీమ్రావు, ధర్మారావుపేట మాజీ ఎంపిపి పార్వతి మల్లేష్, మడావి వెంకటేష్, ఆదివాసి సేన కాసిపేట మండల అధ్యక్షుడు మడావి గంగారం, గౌరవ అధ్యక్షుడు పెంద్రం శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్రం సంజీవ్, పెంద్రం తిరుపతి, కొండాపూర్ గ్రామ అధ్యక్షుడు సజ్జనపు చారి, నేరెళ్ల రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల పేరుతో అవినీతికి పాల్పడితే చర్యలు

### ప్రభుత్వ పథకాల విషయంలో మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామంటూ ప్రజలను మోసం చేసి అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ధర్పల్లి తహసీల్దార్ మాలతి అన్నారు. బుధవారం ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలలో మధ్యవర్తుల వల్ల కొంత అవినీతి జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుందని ఇందులో భాగంగానే మధ్యవర్తులు ప్రభుత్వ పథకాలను డబ్బులతో కొనవచ్చని ధర్పల్లి మండలంలో మధ్యవర్తులు లబ్ధిదారులకు ఆశ చూపితే లబ్ధిదారులు రేషన్ కార్డుకు సంబంధించి దరఖాస్తు చేయటం వృధా అంటూ మోసపూరితమైన మాటలు చెబుతూ లబ్ధిదారుల నుండి మధ్యవర్తులు తమకు సుమారు ఒక రేషన్ కార్డుకు 2 వేల చొప్పున డబ్బులు చెల్లిస్తే ఒకేరోజులో ఎలాంటి ఆన్‌లైన్ విధానం లేకుండా రేషన్ కార్డు ఇప్పిస్తానని చెబుతూ కొంతమేరకు డబ్బులను మధ్యవర్తులు వసూలు చేస్తున్నట్లు మండల తహసీల్దార్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఆన్‌లైన్ విధానాన్నే నమ్మాలని అధికారులు లబ్ధిదారుల సర్వే నిర్వహించి ఒక ప్రత్యేక పద్ధతి ద్వారా లబ్ధిదారులకు అధికారికంగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందేలా చూస్తామని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఏమైనా సందేహాలున్నట్లయితే లబ్ధిదారులే నేరుగా మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చి సమాచారం తెలుసుకోవాలని తెలిపారు. ఏమైనా సమస్యలున్నట్లయితే మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు రూపంలో ఇచ్చినట్లయితే సమస్యలను పరిష్కరించే దిశగా అధికార యంత్రాం గం పని చేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు అనవసరంగా మధ్యవర్తులను నమ్మవద్దని, నమ్మి మోసపోవద్దని ప్రభు త్వం చేపట్టే ప్రతిష్టాత్మకమైన పథకాలకు సంబంధించి ఎవరైనా డబ్బులు అడిగినట్లయితే తమ దృష్టికి తీసుకరావల్సిందిగా కోరారు. ప్రభుత్వ పథకాల పేరుతో ఎవరైనా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బీమా వయస్సు పెంచాలని వినతి

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరి రైతులు మృతి చెందితే మృతి చెందిన రైతు పేరున ఒక గుంట భూమి ఉన్న ఆ రైతు కుటుంబాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5లక్షల రూపాయాల రైతు భీమా ఇస్తుంది. కానీ రైతు వయస్సు 58సంవత్సరాల వరకే రైతు భీమా వర్తిస్తుందని ప్రభుత్వం రైతుకు వయస్సు ఖరారు చేసింది కానీ ప్రస్తుత రోజుల్లో రైతులు 80 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు కూడా రైతులు పని చేస్తున్నారని నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలుకోరి రైతు భీమా చేసేందుకు రైతుకు కనీసం 75సంవత్సరాల వయస్సు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, గుంట భూమి ఉన్న రైతుకు సైతం ఐదు లక్షల రైతు భీమా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## రామనామంతో మార్మోగిన యాపల్ వీధులు



**ప్రజాపక్షం/ మందమర్రి :** మందమర్రి యాపల్ ప్రాంతం సీతారాముల రథోత్సవ సందర్భంగా రామనామంతో మార్మోగింది. కోదండ రామాలయం నుండి ప్రారంభమైన సీతా రామచంద్ర స్వాముల శోభాయాత్ర అబ్రహం నగర్, జిఎం ఆఫీస్ మీదుగా కన్నుల పండుగగా సాగింది. ఆలయ విగ్రహాలు మేళతాలాలతో, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు భక్తిరసాన్ని వెల్లివిరిసింది. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. యువకులు రామనామ సంకీర్తనలతో రోడ్డును నర్తించగా, చిన్నపిల్లలూ, వృద్ధులూ విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు రవి పాండే మాట్లాడుతూ సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా భక్తుల రామనామ స్మరణతో శోభాయాత్ర నిర్వహించడం జరిగిందని, ఇది కేవలం ఊరేగింపు కాదు, భక్తుల విశ్వాసానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరిపై స్వామివారి అనుగ్రహం ఉండాలనే ఉద్దేశంతో శోభాయాత్ర నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకుడు రవి పాండే తెలిపారు. శోభాయాత్రలో కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/కుంటాల :** బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సమితి సభ్యులు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు.బుధవారం కుంటాల మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో చలో పరంగల్ పోస్టర్‌ను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.కనివినీ ఎరుగని రీతిలో రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఊరూరా బీఆర్ఎస్ శ్రేణులు,అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు అనంతరం గోడ ప్రతులను అతికించారు.కార్యక్రమంలో సూర్యపూర్ తాజా మాజీ సర్పంచ్ బక్కి సునిత భోజన్న నిర్మల్ జిల్లా సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంట దశరథ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంతల పోశెట్టి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన యువ వికాసం దరఖాస్తు గడువు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు సోమవారంతో ముగిసింది. ఆయా కార్పొరేషన్‌ల పరిధిలో లక్ష్యానికి మించి దరఖాస్తులు అంది ఈనెల 5వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఉండగా ఆ తర్వాత 14వ తేదీకి పొడిగించారు. దీంతో దరఖాస్తుల సంఖ్య పెరిగింది. మండల పరిధిలో 14 గ్రామాలలో కలిసి ఎస్సి కార్పొరేషన్‌కు 237, ఎస్‌టి కార్పొరేషన్‌కు 58, బిసి కార్పొరేషన్‌కు 425, ఈబిసి కార్పొరేషన్‌కు 6, మైనార్టీ కార్పొరేషన్ 25, క్రిస్టియన్ కార్పొరేషన్‌కు 1 దరఖాస్తులు వచ్చాయని, మొత్తం దరఖాస్తులు 752 వచ్చాయని ఎంపిటిఓటి సాయిరాం తెలిపారు.

## ఎస్పీ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** మామడ మండలంలోని కప్పనపల్లి గ్రామానికి చెందిన నలుగురు మహిళలు తూనిక సేకరణకు అడవిలోకి వెళ్ళగా చీకటి పడి తప్పిపోవడంతో విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ జానకీ షర్మిల నాలుగు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి వారి సురక్షితంగా ఇంటికి చేర్చారు. ఇలాం టి సేవలు చేసినందుకు మాజీ జడ్పీ చైర్మన్ జుట్టు అశోక్,దిశా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు తెలంగాణ ధూంధాం కళాకారుడు దరువు భోజన్న 57 ఉపకులాల ఉపాధ్యక్షుడు గంధం గంగాధర్ పోలీస్ బృందాన్ని అభినందించారు.

# స్నేహితుడి కుటుంబానికి మిత్రుల సాయం



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో ఇటీవల గుండ కొమురయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి స్నేహితులు 19981999 బ్యాచ్ పూర్వ విధ్యార్థులు వారి కుటుంబం దీనావస్థలో ఉండడంతో ఆదుకోవాలని అందరు కలసి రూ. 27వేల నగదును కొమురయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాముని అనీల్‌కుమార్, వడ్ల వీరేశంచారీ, దొంతి నారాయణగౌడ్, రేవు యాదగిరి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# హోటల్ ప్రారంబోత్సవంలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్

ప్రజాపక్షం/ కొండాపూర్ : మండల కేంద్రమైన కొండాపూర్ లో బీఆర్ఎస్ నాయకులుడు ప్రవీన్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆహ్వానం హోటల్‌ను సంగారెడ్డి శాసన సభ్యులు చింతాప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, కొండాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు విఠల్, గోవర్ధన్. రెడ్డి, రుక్మొద్దీన్, మాల్లాగౌడ్ లతో కలసి నూతన హోటల్లను ప్రారంభించారు. అనంతరం ప్రారంభానికి విచ్చేసినటు వంటి అతిథులకు హోటల్ యజమాని ప్రవీన్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామస్థులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభ్యున్నతే లక్ష్యంగా .. వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** రైతుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం లకడారం ,తెల్లాపూర్, మున్సిపల్ పరిదిలోని ముత్తంగి గ్రామం పిఏసిఎస్ ల పరిధిలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం నాడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రుద్రారం పిఏసిఎస్ అధ్యక్షులు పాండు ,ముత్తంగి పిఏసిఎస్ అధ్యక్షులు బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మేరాజ్ ఖాన్, అశోక్, కిట్టు రామకృష్ణ డైరెక్టర్లు అదికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోదీ సర్కార్



పట్టణ కాం గ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కేంద్రంలో అధికారంలో ఉన్నామని ఆహంకారంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాయకులపై మోదీ సర్కార్ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నాయకులపై సోనియా గాంధీ,రాహుల్‌గాంధీలపై ఈడి కోర్టు చార్జీషీట్ దాఖలు నమోదు చేయటాన్ని నిరిసిస్తూ ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగ్గం చేశారు. ఈసందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దేశ సేవకు అంకితమై తమ ప్రాణాలను సైతం బలిదానం చేసిన కుటుంబాన్ని ప్రధాని మోదీ మానసికింగా వేధిస్తూన్నారన్నారు. అధికారం దుర్వినియోగం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు త్వరలో వస్తాయన్నారుస. వెంటనే అక్రమంగా దాఖలు చేసిన చార్జిషీటును వెనుక్కి తీసుకోవాలన్నారు. ఏలాంటి తప్పు చేయకున్న మోదీ ప్రభుత్వం కావాలని సోనియాగాంధీ,రాహులుగాంధీలను కేసులో అక్రమంగా ఇరికిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎక్కడ తాము చేసిన ఇక్రమాలు బయటపడుతాయని ముందుగానే ఆలోచించి కాంగ్రెస్ నాయకులపై తప్పుడు చేస్తుందన్నారు. మోదీ ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన సోనియ గాంధీ, రాహుల్‌గాంధీలు స్వచ్ఛందంగా బయటకు వస్తారన్నారు. మోదీ చెప్పు చేతుల్లో పనిచేస్తున్న ఏన్ఫోర్స్‌మెంట్ అధికారులు రాబోయేరోజుల్లో తగిన శాస్తి చేస్తామన్నారు. సోనియగాంధీ, రాహుల్‌గాంధీలపై కేసులు ఎత్తివేసేవరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

ఈకార్యక్రమంలో ముద్దం లక్ష్మి, గ్యాదరి మధు, దాస అంజయ్య, కౌన్సిలర్ పూర్ణిమా ఎల్లం, రియాజోద్దీన్, మార్క సతీష్, మాజీ ఎంపిటిసి పుల్లూరు సంతోషి, రషద్, గయాసోద్దీన్, వహాబ్, అనిల్,కవిత, మున్నా, అజ్మత్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్బస్థ శిశువు నుంచి పోషకాహార లోపం రాకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** పోషణ లోపాలను ఆరి కట్టాలని,గర్బస్థ శిశువు నుంచిపోషకాహార లోపం రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. చౌటకూరు మండలం శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రాంగణంలో పోషణ పక్షం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా తన కుమార్తే తో హాజరయ్యారు. వివిధ పోషకాహార పదార్థాల తో ఏర్పాటు చేసిన స్టాళను పరిశీలించి ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ గర్బవతులకు బాలింతలకు కిషోర్ బాలలకు పోషణ లోపం ఆరికట్టాలని ఈ సందర్బంగా తెలియజేశారు. గర్బస్థ శిశువు నుండి ఏలాంటి పోషకాహార లోపాలు లేకుండా చూడాలన్నారు. గర్బం దాల్చిన మొదటి రోజు నుండి రెండు సంవత్సరాల వరకు అంటే వెయ్యి రోజులు మంచి పౌష్టికాహారం తీసుకొని పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు బయట దొరకే జింక్‌ఫుడ్ కు దూరంగా ఉంచాలన్నారు. అంగన్వాడి సెంటర్లో వత్తిడి తగ్గేందుకు వ్యాయమాలు, యోగాలు కూడా నేర్పించాలన్నారు. పౌష్టిక ఆహారం గురించి



తల్లికి ,కుటుంబ సభ్యులకు పౌష్టికాహార ముఖ్య ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నెలలో రెండవశుక్రవారం ,నాలుగో శుక్రవారం తల్లికి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ కల్పించాలన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే బిడ్డలు సైతం ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్బంగా తెలిపారు. కొంత మంది లో రక్తహీనత కలిగి ఉంటుందని దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రక్తహీనత రాకుండా ఉండాలంటే మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకున్న తల్లిదండ్రుల పిల్లలో తేలివి తేటలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. 9 నెలలు తల్లి ఖచ్చితంగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఫౌష్టికాహారం అంటే ఖరీదైన దుకాణాల్లో దొరకే వస్తువులు కావని , మన ఇంటి ఆవరణలో ఉండే ఆకుకూరలు, పండ్లు, కూరగాయాలు, సాంప్రదాయ చిరుదాన్యాలు తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉంటే డాక్టర్ సహాయంతో ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రసరించిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు తాగిం,చాలని పుట్టినరోజు నుండి బిడ్డకు ఒక సంవత్సరం వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. తీవ్ర పౌష్టికాహర లోపం ఉన్న పిల్లల్ని తక్కువ బరువు , తక్కువ ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి ఆఆ సమస్యల్ని పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ లలో ప్రీ స్కూల్ కిట్టులు ,ఏర్పాటు చేయడం జరిగిందని దానిని పిల్లలకు పిల్లల తల్లిదండ్రులకు చూపించాలన్నారు. జిల్లాలో తీవ్ర పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి జిల్లాలో తీవ్ర పౌష్టికాహారం లోపాన్ని జిరో స్థాయికి తీసుకురావాలన్నారు. అనంతరం పిల్లలు ,గర్బిణి స్త్రీలు ,తల్లిదండ్రులు , సిబ్బందితో కలిసి పోషణ లోపం అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు. గర్బిణి స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు,చేశారు. ఆరు నెలలు పూర్తియిన పిల్లలకు అన్న ప్రసరణ కార్యక్రమం కూడా జరిపించారు. సిపిడిసి ఎస్ సిబ్బంది చేసిన స్కెట్స్ అలరించాయి. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యు లలత కుమారి , జిల్లా పశుసంవర్ధక శాఖ అదికారిణి ,వసంత కుమారి, డీఈఓ వెంకటేశ్వర్లు, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మేన్, జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆర్డీఓ పాండు. సిడిపిఓ లు సంబందిత అధికారులు ,మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్థాయి పెంపుకు ఎఐ ఆధారిత బోధన దోహదం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** విద్యలో వెనుకబడిన విద్యార్థుల స్థాయి పెంపుకు ఏయ ఆధారిత ఎఫ్ఎల్ఎన్ బోధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నకోడురు మండలం రామంచ ప్రాథమిక పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు చేస్తున్న ఏఐ టూల్స్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్, గణితం, విషయాలపై అసెస్‌మెంట్లు ప్రాక్టీస్ చేయించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుండి కంప్యూటర్ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు.బోధన సైతం సులభతరం అవుతుందన్నార. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారానికి రెండు రోజులు ఈకార్యక్రమం నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. అన్ని పాఠశాలల్లో నెట్‌వర్క్ సమస్య లెకుండ వచ్చే విద్యాసంవత్సరం నుండి నెట్ కనేక్షన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. యూడైస్ క్రాస్ చెక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజనంతో పాటు ఆవరణలో నాటిన పండ్ల మొక్కలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ సత్తు, యాదవరెడ్డి, హెచ్ఎం సత్తవ్వ, అబ్దుల్ షరీఫ్, ఉపాధ్యాయులు భాస్కర్, వైవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్ వేసిన చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదిన జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబందించిన వాల్ పోస్టర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వేశారు. సంగారెడ్డి నుంచి గులాబి దండు వేలాదిగా కదం తొక్కాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు ,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపు నిచ్చారు. కేసిఆర్ బహిరంగ సభతో దేశ రాజకీయాల్లో చర్చ జరగుతుందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుదన్నారు. కార్యక్రమంలో డిసిసీ బి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాజీ సిడిసి చైర్మన్‌కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, పట్టణ కార్యదర్శి నర్సింలు , మండల అద్యక్షులు చక్రపాణి విఠల్ కార్యదర్శి గోవర్ధన్, మల్లేశం మల్లగౌడ్ ,శ్రవణ్‌రెడ్డి, ప్రేమనందం విఠల్, షపీ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం చండి గ్రామంలో పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చండి గ్రామంలో ఉదయం 2గంటల సమయంలో చండికమాత సమీపంలో ఓ చెట్టుకింద ము గ్గురు వ్యక్తులు పేకాట ఆడుతుండడంతో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై మధుకర్‌రెడ్డి, తన సిబ్బందితో కలసి పట్టుకున్నారు. వారి నుంచి రూ. 1620 నగదు, ఒక మొబైల్‌ను స్వాదీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. ముగ్గురు నిందుతులు శివన్నగారి శివుడు, వల్తూరి శ్రీశైలం, సంధిగారి నర్సింలు చండి గ్రామానికి చెందిన వారేనని పేర్కొన్నారు.

# నేడు విపంచిలో భూభారతిపై అవగాహన సదస్సు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టనున్న భూభారతి చట్టంపై నేడు(గురువారం) ఉదయం 9గంటలకు సిద్దిపేట పట్టణ కేంద్రంలోని విపంచి కళానిలయంలో అవగాహన సదస్సు ఉంటుందని సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గోని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.